# శ్రీ విఘ్నేశ్వరాయ నమః

**వినాయక వ్రతకల్పము**

**devapooja.com**

**Horoscope Consultation | Chandra Sekhar Sharma | 94933 72727**

**శ్లో॥** శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే ॥

**శ్లో॥** సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః ।
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః ॥
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః ।
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కంధపూర్వజః ॥
షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి ।
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా ।
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥

**సంకల్పం:** ఆచమ్య కేశవ నారాయణ మాధవ గోవింద ...... విష్ణు శ్రీకృష్ణాయ నమః ఓం భూః, ఓం భువః, ఇత్యాది సురవరోం । మమ ఉపాత్త దురితక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థః శుభతిథౌ శోభనేముహూర్తే ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టిసంవత్సరాణాం మధ్యే ...... సంవత్సరే దక్షిణాయనే, వర్షర్తౌ, భాద్రపదమాసే, శుక్లపక్షే, చతుర్థ్యాం ...... వాసరయుక్తాయాం, శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ మమ ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థసిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం, శ్రీ సిద్ధివినాయక ప్రీత్యర్థం ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే।

## అథ షోడశోపచార పూజా

**ధ్యానం:**

శ్లో॥ భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం । విఘ్నాంధకారభాస్వంతం విఘ్నరాజ మహంభజే ॥
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం । పాశాంకుశ ధరం దేవం ధ్యాయే త్సిద్ధివినాయకం ॥
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం । భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్ ॥
ధ్యాయే ద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం । చతుర్భుజం మహాకాయం సర్వాభరణభూషితం ॥
**శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యానామి - ధ్యానం సమర్పయామి।**

**ఆవాహనం:** శ్లో|| అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర | అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భసముద్భవ ||
శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి|

**ఆసనం:** శ్లో|| మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నై ర్విరాజితం | రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ||
శ్రీ మహాగణాధిపతయే నమః ఆసనం సమర్పయామి|

**అర్ఘ్యం:** శ్లో|| గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన | గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతై ర్యుతం ||
శ్రీ మహాగణాధిపతయే నమః అర్ఘ్యం సమర్పయామి|

**పాద్యం:** శ్లో|| గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక | భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ||
శ్రీ మహాగణాధిపతయే నమః పాద్యం సమర్పయామి|

**ఆచమనం:** శ్లో|| అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ పరిపూజిత | గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో ||
శ్రీ మహాగణాధిపతయే నమః ఆచమనీయం సమర్పయామి|

**మధుపర్కం:** శ్లో|| దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం | మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ||
శ్రీ మహాగణాధిపతయే నమః మధుపర్కం సమర్పయామి|

**పంచామృత స్నానం:** శ్లో|| స్నానంపంచామృతైర్దేవ గృహాణ గణనాయక | అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణపూజిత ||
శ్రీ మహాగణాధిపతయే నమః పంచామృత స్నానం సమర్పయామి|

**శుద్ధోదక స్నానం:** శ్లో|| గంగాదిసర్వతీర్థేభ్య ఆహృతై రమలై ర్జలైః | స్నానం కురుష్వ భగవ న్నుమాపుత్ర నమోస్తుతే ||
శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదకస్నానం సమర్పయామి|

**వస్త్రయుగ్మం:** శ్లో|| రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యం చ మంగళం | శుభప్రదం గృహాణ త్వం లంబోదర హరాత్మజ ||
శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి|

**ఉపవీతం:** శ్లో|| రాజితం బ్రహ్మసూత్రంచ కాంచనంచోత్తరీయకం | గృహాణ సర్వధర్మజ్ఞ భక్తానా మిష్టదాయక ||
శ్రీ మహాగణాధిపతయే నమః ఉపవీతం సమర్పయామి|

**గంధం:** శ్లో|| చందనాగరుకర్పూర కస్తూరీ కుంకుమాన్వితం | విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ||
శ్రీ మహాగణాధిపతయే నమః గంధాన్ సమర్పయామి|

**అక్షతలు:** శ్లో|| అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ స్తండులాన్ శుభాన్ | గృహాణ పరమానంద ఈశపుత్ర నమోస్తుతే ||
శ్రీ మహాగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి|

**పుష్ప సమర్పణ:** శ్లో|| సుగంధీని సుపుష్పాణి జాజీకుందముఖానిచ | ఏకవింశతిపత్రాణి సంగృహాణ నమోస్తుతే ||
శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పాణి సమర్పయామి|

## అథాంగ పూజ

ఓం శ్రీ గణేశాయ నమః - పాదౌ పూజయామి

ఓం శ్రీ గణనాథాయ నమః - నాభిం పూజయామి

| | |
|---|---|
| ఓం శ్రీ ఏకదంతాయ నమః - జానునీ పూజయామి | ఓం శ్రీ గణేశాయ నమః - హృదయం పూజయామి |
| ఓం శ్రీ విఘ్నరాజాయ నమః - జంఘే పూజయామి | ఓం శ్రీ స్థూలకంఠాయ నమః - కంఠం పూజయామి |
| ఓం శ్రీ ఆఖువాహనాయ నమః - ఊరూ పూజయామి | ఓం శ్రీ స్కందాగ్రజాయ నమః - స్కందౌ పూజయామి |
| ఓం శ్రీ హేరంబాయ నమః - కటిం పూజయామి | ఓం శ్రీ పాశహస్తాయ నమః - హస్తౌ పూజయామి |
| ఓం శ్రీ లంబోదరాయ నమః - ఉదరం పూజయామి | ఓం శ్రీ గజవక్త్రాయ నమః - వక్త్రం పూజయామి |
| ఓం శ్రీ విఘ్నహంత్రే నమః - నేత్రం పూజయామి | ఓం శ్రీ శూర్పకర్ణాయ నమః - కర్ణౌ పూజయామి |
| ఓం శ్రీ ఫాలచంద్రాయ నమః - లలాటం పూజయామి | ఓం శ్రీ సర్వేశ్వరాయ నమః - శిరః పూజయామి |

**ఓం శ్రీ విఘ్నరాజాయ నమః - సర్వాణ్యంగాని పూజయామి|**

## అథ ఏకవింశతి (21) పత్ర పూజా

| | |
|---|---|
| సుముఖాయ నమః - మాచీపత్రం పూజయామి | భిన్నదంతాయ నమః - విష్ణుక్రాంతపత్రం పూజయామి |
| గణాధిపాయ నమః - బృహతీపత్రం పూజయామి | వటవే నమః - దాడిమీపత్రం పూజయామి |
| ఉమాపుత్రాయ నమః - బిల్వపత్రం పూజయామి | సర్వేశ్వరాయ నమః - దేవదారుపత్రం పూజయామి |
| గజాననాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి | ఫాలచంద్రాయ నమః - మరువకపత్రం పూజయామి |
| హరసూనవే నమః - దుత్తూరపత్రం పూజయామి | హేరంబాయ నమః - సింధువారపత్రం పూజయామి |
| లంబోదరాయ నమః - బదరీపత్రం పూజయామి | శూర్పకర్ణాయ నమః - జాజీపత్రం పూజయామి |
| గుహాగ్రజాయ నమః - అపామార్గపత్రం పూజయామి | సురాగ్రజాయ నమః - గండకీపత్రం పూజయామి |
| గజకర్ణాయ నమః - తులసీపత్రం పూజయామి | ఇభవక్త్రాయ నమః - శమీపత్రం పూజయామి |
| ఏకదంతాయ నమః - చూతపత్రం పూజయామి | వినాయకాయ నమః - అశ్వత్థపత్రం పూజయామి |
| వికటాయ నమః - కరవీరపత్రం పూజయామి | సురసేవితాయ నమః - అర్జునపత్రం పూజయామి |

**కపిలాయ నమః - అర్కపత్రం పూజయామి | శ్రీ గణేశ్వరాయ నమః ఏకవింశతిపత్రాణి పూజయామి|**

## అథాష్టోత్తర శతనామపూజా

ఓం గజాననాయ నమః | ఓం గణాధ్యక్షాయ నమః | ఓం విఘ్నరాజాయ నమః | ఓం వినాయకాయ నమః | ఓం ద్త్వైమాతురాయ నమః | ఓం ద్విముఖాయ నమః | ఓం ప్రముఖాయ నమః | ఓం సుముఖాయ నమః | ఓం కృతినే నమః | ఓం సుప్రదీపాయ నమః | ఓం సుఖనిధయే నమః | ఓం సురాధ్యక్షాయ నమః | ఓం సురారిఘ్నాయ నమః | ఓం మహాగణపతయే నమః | ఓం మాన్యాయ నమః | ఓం మహాకాలాయ నమః | ఓం మహాబలాయ నమః | ఓం హేరంబాయ నమః | ఓం లంబజఠరాయ నమః | ఓం హ్రస్వగ్రీవాయ నమః | ఓం మహోదరాయ నమః | ఓం మదోత్కటాయ నమః | ఓం మహావీరాయ నమః | ఓం మంత్రిణే నమః | ఓం మంగళస్వరాయ నమః | ఓం ప్రమథాయ నమః | ఓం ప్రథమాయ నమః | ఓం ప్రాజ్ఞాయ నమః | ఓం విఘ్నకర్త్రే నమః | ఓం విఘ్నహర్త్రే నమః | ఓం విశ్వనేత్రే నమః | ఓం విరాట్పతయే నమః | ఓం శ్రీపతయే నమః | ఓం వాక్పతయే నమః | ఓం శృంగారిణే నమః | ఓం ఆశ్రితవత్సలాయ నమః | ఓం శివప్రియాయ నమః | ఓం శీఘ్రకారిణే నమః | ఓం శాశ్వతాయ నమః | ఓం బలాయ నమః | ఓం బలోత్థితాయ నమః | ఓం భవాత్మజాయ

నమః | ఓం పురాణపురుషాయ నమః | ఓం పూష్ణే నమః | ఓం పుష్కరోత్క్షిప్తవారిణే నమః | ఓం అగ్రగణ్యాయ నమః | ఓం అగ్రపూజ్యాయ నమః | ఓం అగ్రగామినే నమః | ఓం మంత్రకృతే నమః | ఓం చామీకరప్రభాయ నమః | ఓం సర్వస్మై నమః | ఓం సర్వోపాస్యాయ నమః | ఓం సర్వకర్త్రే నమః | ఓం సర్వనేత్రే నమః | ఓం సర్వసిద్ధిప్రదాయ నమః | ఓం సర్వసిద్ధయే నమః | ఓం పంచహస్తాయ నమః | ఓం పార్వతీనందనాయ నమః | ఓం ప్రభవే నమః | ఓం కుమారగురవే నమః | ఓం అక్షోభ్యాయ నమః | ఓం కుంజరాసురభంజనాయ నమః | ఓం ప్రమోదోత్థాననయనాయ నమః | ఓం మోదకప్రియాయ నమః | ఓం కాంతిమతే నమః | ఓం ధృతిమతే నమః | ఓం కామినే నమః | ఓం కపిత్థపనసప్రియాయ నమః | ఓం బ్రహ్మచారిణే నమః | ఓం బ్రహ్మరూపిణే నమః | ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః | ఓం జిష్ణవే నమః | ఓం విష్ణుప్రియాయ నమః | ఓం భక్తజీవితాయ నమః | ఓం జితమన్మథాయ నమః | ఓం ఐశ్వర్యకారణాయ నమః | ఓం జ్యాయసే నమః | ఓం యక్షకిన్నరసేవితాయ నమః | ఓం గంగాసుతాయ నమః | ఓం గణాధీశాయ నమః | ఓం గంభీరనినదాయ నమః | ఓం వటవే నమః | ఓం అభీష్టవరదాయ నమః | ఓం జ్యోతిషే నమః | ఓం భక్తనిధయే నమః | ఓం భావగమ్యాయ నమః | ఓం మంగళప్రదాయ నమః | ఓం అవ్యక్తాయ నమః | ఓం అప్రాకృతపరాక్రమాయ నమః | ఓం సత్యధర్మిణే నమః | ఓం సఖయే నమః | ఓం సరసాంబునిధయే నమః | ఓం మహేశాయ నమః | ఓం దివ్యాంగాయ నమః | ఓం మణికింకిణీమేఖలాయ నమః | ఓం సమస్తదేవతామూర్తయే నమః | ఓం సహిష్ణవే నమః | ఓం సతతోత్థితాయ నమః | ఓం విఘాతకారిణే నమః | ఓం విశ్వగ్దృశే నమః | ఓం విశ్వరక్షాకృతే నమః | ఓం కల్యాణగురవే నమః | ఓం ఉన్మత్తవేషాయ నమః | ఓం అపరాజితాయ నమః | ఓం సమస్తజగదాధారాయ నమః | ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః | ఓం ఆక్రాంతచిదచిత్ప్రభవే నమః | ఓం శ్రీవిఘ్నేశ్వరాయ నమః |

## అథ దూర్వాయుగ్మ పూజా

ఓం గణాధిపాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి | ఓం ఉమాపుత్రాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి |
ఓం ఆఖువాహనాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి | ఓం వినాయకాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి |
ఓం ఈశపుత్రాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి | ఓం వరసిద్ధిప్రదాయకాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి |
ఓం ఏకదంతాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి | ఓం ఇభవక్త్రాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి |
ఓం మూషికవాహనాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి | ఓం కుమారగురవే నమః - దూర్వాయుగ్మం పూజయామి |

**ధూపం:** శ్లో|| దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం | ఉమాసుతం నమస్తుభ్యం గృహాణ వరదోభవ || ధూప మాఘ్రాపయామి|

**దీపం:** శ్లో|| సాజ్యంత్రివర్తిసంయుక్తం వహ్నినా ద్యోతితం మయా | గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే || దీపం దర్శయామి|

**నైవేద్యం:** శ్లో|| సుగన్ధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్ | నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్ || భక్ష్యం భోజ్యంచ లేహ్యంచ చోష్యం పానీయమేవచ | ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక || నైవేద్యం సమర్పయామి|

**తాంబూలం:** శ్లో|| పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం | కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం || తాంబూలం సమర్పయామి|

**నీరాజనం:** శ్లో|| ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలై స్తథా | నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ || నీరాజనం సమర్పయామి|

# వినాయక వ్రతకథా ప్రారంభము

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండగు భగవంతుని సృష్టిని శ్రేష్ఠమగు ఈ భరతఖండమున నుత్తరభాగమునందు ఆర్యావర్తమను పుణ్యభూమి యొప్పు చుండు. అందు కల్హార కేదార కరవీర జాజి విరజాజి జపాపాటలీ కేతకీ నాగ పున్నాగ మల్లికా మతల్లికా కుంద కురవక మందార చంపక చంపేయా ద్యనేక పుష్పరాజి విరాజితమును, సాల రసాల తాల హింతాల తమాల తక్కోల చూత పూగ వకుళ అశోక కపితాశ్వత్థపక్షకా ద్యనేక వృక్ష శోభితంబును, హంస కారండవ చక్రవాక జలకుక్కుట కోకిలాద్యనేక పక్షికృత కోలాహల నివహంబును, నిర్మల ప్రవాహ రమణీయ సరోవరయుక్తంబును, ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధ్యష్టాంగ యోగ నిష్ఠాగరిష్ఠ హరిహర పూజా మకరంద పానానంద తుందిల హృదయారవింద మౌనివర్య దివ్యాశ్రమ విలసితంబు నగు నైమిశారణ్యంబు వెలయుచుండు.

అందనేక ధర్మశాస్త్ర పురాణేతిహాసంబుల జెప్పు పౌరాణికుండగు సూతుండు శౌనకాది మునుల కనేక శాస్త్రంబులు బోధించుచుండును. ఇట్లుండ చంద్రవంశంబునందు బుట్టిన ధర్మరాజు దైవయోగము వలన జ్ఞాతులచే రాజ్యమును పోగొట్టుకొని అనేక వృక్ష పక్షి మృగంబులు గల ఆ యడవి ప్రవేశించి, అందు వాయు భక్షకులుగను, పర్ణ భక్షకులుగను తపంబు చేయుచుండెడి మహాత్ములగు ఋషులం జూచుచు సూతునియొద్దకు పోయి భార్యానుజులతోడ నమస్కరించి ధర్మజుం డిట్లనియె: ఓ మహాత్మా! మేము జ్ఞాతులచే రాజ్యమును, సంపత్తును గోలుపోయి వచ్చినారము. మీ దర్శన మాత్రంబున సకల పాపంబులు నశించి మాయందు కృప గలిగి మఱల రాజ్యాదులు గలుగునట్టి యొక వ్రతం బానతీయవలయునని వేడగా సూతుం డిట్లనియె:

ధర్మరాజా! సమస్త పాపంబులం పోగొట్టి పుత్రపౌత్రాభి వృద్ధింజేయు రహస్యమైన యొక వ్రతము గలదు. దానిని తొల్లి సాంబశివుండు కుమారస్వామి కుపదేశించే. అదెట్లను ప్రమదగణాధిప సేవితంబును, నానారత్న విభూషితంబునగు కైలాస పర్వతంబు నందన మందార వృక్ష సమీపంబున స్వర్ణసింహాసనమునందు పరమశివుండు కూర్చుండి యుండునెడ షణ్ముఖుండేతెంచి యిట్లనియె. "ఓ నీలకంఠా! లోకంబున నుండు మనుజు లే వ్రతంబు చేసినట్టులైన పుత్రపౌత్రాదుల జెంది సుఖంబుగా నుందురో అట్టి వ్రతంబును జెప్పు"మనిన శివుండు "ఓ కుమారస్వామీ! ఆయువును సర్వసంపత్తును వృద్ధిజేసెడి వినాయక వ్రతం బొకటి కలదు. ఆ వ్రతంబును భాద్రపద మాస శుక్లపక్ష చవితినాడు చేయవలెను. ఆనాడు ప్రాతఃకాలమున స్నానము చేసి శుచిర్భూతుడై నిత్యకర్మముల నెరవేర్చుకొని తన శక్తికొలది బంగారుతో నైనను, వెండితోనైనను, లేక మట్టితోనైనను విఘ్నేశ్వర ప్రతిమను చేసి గృహోత్తమ ప్రదేశమున మంటపం బేర్పరచి యందు పండ్లుగాని, బియ్యముగాని పోసి అష్టదళపద్మం బేర్పరచి గణేశ ప్రతిమను ప్రతిష్ఠించి శ్వేతగంధాక్షత పుష్పాదులచే పూజించి ధూపదీపములు సమర్పించి కుడుములు మొదలైన పిండివంటలు, టెంకాయలు, అరటిపండ్లు, నేరేడు పండ్లు, చెఱకు మొదలైన ఫలములను ప్రత్యేకముగా దినుసున కిరువదియొక్కటి ప్రకారము నైవేద్యముచేసి, నృత్యగీతవాద్య పురాణ పఠనాదులతో గణపతిపూజ సమాప్త మొందించి, యథాశక్తిగా వేదవిదులయిన బ్రాహ్మణులకు తాంబూల దక్షిణ లిచ్చి బంధువులతోడ ఘృతపక్వములైన భక్ష్యభోజ్యాదులచే భుజింపవలయును. ఈ ప్రకారం బెవ్వరు గణపతిసేవ చేయుచున్నారో వారికి గణపతి వరప్రసాదము వలన సకల కార్యములు సిద్ధించును. ఇందుకు సంశయము లేదు.

మరునా డుదయముననే నిద్రలేచి స్నానాదులం గావించి పునః పూజ యొనర్చి వారివారి విభవానుసారము గణనాధునికి మౌంజీకృష్ణాజిన దండ యజ్ఞోపవీత కమండలు వస్త్రములను సమర్పించి, పురోహితులకు వస్త్రమాల్య దక్షిణ తాంబూలముల నిచ్చి, ఇతర విప్రులను దక్షిణ తాంబూల భోజనాదులచే తృప్తులం జేయవలయును. కుమార స్వామి! వ్రతములలో నుత్తమంబైన యీ వ్రతరాజము మూడు లోకములయందును ప్రసిద్ధిజెంది గరుడ, గంధర్వ, కిన్నర కింపురుషాదులచే సదా యాచరింప బడిన" దని స్కందునకు పరమశివుం డుపదేశించెను.

కావున ఓ ధర్మరాజా! నీవును ఈ వ్రతమును చేసితివేని శత్రువులను జయించి సుఖముగ నుందువు. మరియు, తొల్లి ఈ వ్రతమును దమయంతి ఆచరించి నలమహారాజును పెండ్లాడెను. శ్రీకృష్ణు డాచరించి శమంతకమణి తోడం జాంబవతినిం బొందెను. అదెట్లనిన సత్రాజిత్తను నరేంద్రుండు సూర్యుని వరముచే శమంతకమణిని బొంది శ్రీకృష్ణ దర్శనార్థమై ద్వారకకుంబోవ, రెండవ సూర్యునివలె ప్రకాశించుచున్న శమంతక మణిని శ్రీకృష్ణుం డడుగగా, దానిని సత్రాజిత్తు ఇవ్వక తన యూరికిం బోయె, పిదప సత్రాజిత్తు తమ్ముడా మణిని ధరించుకొని వేటకు బోవగా అచటనొక సింహము వానిని వధించి ఆమణి నెత్తుకునిపోతుండగా, జాంబవంతుండు దానిని హతం బొనర్చి, ఆ మణిని తన గుహకుం దీసికొనిపోయె. ఈ సంగతి లోకులకు దెలియమించేసి శ్రీకృష్ణుండు

సత్రాజిత్తుని తమ్మునిం దునిమి శమంతకమణి నపహరించెనని చెప్పుకొను చుండ, శ్రీకృష్ణుడు తాను వినాయకునిచే శపింపబడిన చవితిచంద్రుని క్షీరఘటమునందు జూచుటచేతనే తనకిట్టి యపవాదము సంభవించెనని బలభద్రునితో జెప్పె.

అతండు చవితి చంద్రునకు వినాయకుం డేల శాపం బిచ్చెనని యడుగ, కృష్ణమూర్తి యిట్లనియె: "అన్నా! కైలాసమున ఒకనాడు వినాయకుండు కుబ్జరూపధరుండయి ప్రకాశించుచుండ నతనిం చూచి చంద్రుండు నవ్వె. అంత వినాయకుండు చంద్రునిం జూచి 'ఓరీ! నిన్ను ఈ చవితిదినమున నెవ్వరేనియుం జూచిరేని వారి కపవాదము సిద్ధించు'నని శపింప, చంద్రుం డతిదీనుండై ప్రార్థింప, వినాయకుండు "స్కందునకు సాంబశివుం డానతిచ్చిన ప్రకారము భాద్రపద శుద్ధచతుర్థి దినమందు నన్ను యధావిధి నర్చించి వ్రతము సలిపిరేని అట్టివారికి సంభవించిన యపవాదము తొలగి, శత్రుజయ మును, మోక్ష సామ్రాజ్యసిద్ధియు, పుత్రపౌత్ర గోమహిషాద్యభివృద్ధియుం గలుగునని చంద్రునకుం జెప్పె. అంత చంద్రుండు మొదలగు వారీ వ్రతమును చేసిరని కృష్ణుండు బలభద్రునితో జెప్పె. బలభద్రుండు తన పురమునం దెల్లవారును నావ్రతము సల్పు నటులం జేసి, దానును, కృష్ణమూర్తియు యదావిధి నావ్రతం బొనర్చి వినాయకుని ప్రసాదముచే జాంబవంతుని చెంతకుం బోవ నతండు జాంబవతియను తన కూతురును కృష్ణమూర్తి కిచ్చి వివాహము చేసి, శమంతకమణిని గూడ నొసంగిన, నా రత్నమును వాసుదేవుండు సత్రాజిత్తున కిచ్చిన, నతండు సత్యభామ యను కూతురు నివ్వగా, దానిని వివాహమాడి కృష్ణుడు సుఖముగ నుండె.

మఱియు వృత్రాసురుని హతం బొనర్చునపు డింద్రుండును, సీతాదేవిని వెదకునపుడు శ్రీరాముండును, గంగను భూమికి తెచ్చునపుడు భగీరథుండును, నమృతోత్పాదనము సేయునపుడు దేవాసురులును, కుష్ఠవ్యాధి నివృత్తికొరకు సాంబుండును వినాయక వ్రతమును జేసిరని నుడివిన, ధర్మరాజును నీ వ్రతము సలిపి శత్రువుల జయించి రాజ్యము నొంది సుఖముగ నుండె.

కావున, మనస్సున తలచిన కార్యములన్నియు వినాయక వ్రతము సలుపుట వలన సిద్ధించుటచే గణేశుడు సిద్ధివినాయకుండని ప్రసిద్ధి జెందే. విద్యారంభకాలమున పూజించిన విద్యాలాభంబు గలుగును. పుత్రార్థ కాముకులు పుత్రార్థములను బడయుదురు. కన్య పూజించినచో చక్కని భర్తనూ - ముత్తయిదువ పూజించినచో నిత్యసౌభాగ్య మునూ పొందుదురు. విధవ పూజించెనేని మఱి ఏ జన్మమందును వైధవ్యమును పొందదు. కావున బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు యధావిధిగా నీవ్రతం బాచరించిన శ్రీగణపతి యనుగ్రహమున సకలైశ్వర్యములం బొంది సుఖముగ నుందురుగాక.

**వినాయక వ్రతకథ సమాప్తము.**

**devapooja.com**

**Horoscope Consultation | Chandra Sekhar Sharma | 94933 72727**